# SUMMATIVE ASSESSMENT-II (2014-15) TSS-1
## Social (Telugu Medium)

Class : Viii                Max Marks : 100                Time : 2 1/2 Hrs.

| Academic Standards | Conbceptual under standing | Reading text given understanding & interpretation | Information skills | Reflection on Contemporary issues and questions | Mappping skills | Appreciation and sensitivity | Total |
|---|---|---|---|---|---|---|---|
| Serial No.of Questions | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | |
| Marks allotted | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| Marks Secured | | | | | | | |
| Grade | | | | | | | |

Student Name : ______________________                Roll No. __________

**1. విషయావగాహన (40 మార్కులు)**                2x10=20

అ. ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబు వ్రాయండి

1. జలభాగం, భూభాగం వేడెక్కటంలో తేడాలు ఎందుకు ఉంటాయో వివరించండి ?
2. ఉప్పుసత్యాగ్రహం లక్ష్యసాధనలో ఎంతవరకు విజయవంతం అయినదో వివరించుము ?
3. వస్తుమార్పిడి పద్ధతి అనగానేమి ? ఇందులో ఇమిడి ఉన్న ఇబ్బందులు ఏవి?
4. ఎన్నికలు, స్వేచ్ఛగా, స్వతంత్రంగా, న్యాయంగా జరగాలి. ఎందుకు ?

ఆ. ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి                2x5=10

5. టండ్రా ప్రాంతంలో దొరికే వనరులను ఇళ్ళు కట్టుకోవడానికి ఎలా ఉపయోగించుకుంటారు ?
6. వరికోత యంత్రాలను ఉపయోగించడం వల్ల ప్రయోజనాలు తెలపండి ?
7. ఖనిజసంపద దేశ ఆర్థికాభివృద్ధికి ఎలా ఉపయోగపడును ?
8. భారత ఎన్నికల సంఘానికి ఎందుకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండాలి ?

ఇ. ఈ క్రింది అన్ని ప్రశ్నలకు అన్నింటికీ జవాబులివ్వండి

9. సూర్యపుటము అనగానేమి?                5x1=5
10. మడ అడవులు మనదేశంలో ఎక్కడ కలవు ?
11. మనదేశంలో కరెన్సీ నోట్లు ఎవరు ముద్రిస్తారు ?
12. బ్రిటీషు పాలనా కాలంలో మనదేశంలో ప్రధాన నగదు పంటలు ఏవి ?
13. మనదేశంలో అత్యుత్తమ న్యాయస్థానం ఏది ?

ఈ.క్రింది వానిలో సరియైన జవాబును బ్రాకెట్లలో సూచించండి                10x1/2=5

14. .................. దేశం 'సర్వే ఆఫ్ ఇండియా' డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసింది
    (ఎ) డచ్చి    (బి) ఫ్రెంచి    (సి) బ్రిటీషు    (డి) పాలిష్    [ ]
15. '0' అక్షాంశాన్ని ........................... అంటారు ?
    (ఎ) కర్కటరేఖ    (బి) మకరరేఖ
    (సి) భూమధ్యరేఖ    (డి) గ్రీనిచ్ రేఖ    [ ]

16. 'ఇగ్లూ' అనగా ..................... [ ]

(ఎ) ఆహారం (బి) గుడిసె (సి) నివాసము డి) డ్రస్

17. ఎవ్వరికీ అనుమతి లేని అడవులు

(ఎ) రిజర్వు ఫారెస్టు (బి) రక్షిత అడవులు

(సి) సతత హరిత (డి) ముళ్ళజాతి అడవులు [ ]

18. కోలార్ బంగారు గనులు ................లో కలవు

(ఎ) శ్రీలంక (బి) ఇండియా (సి) చైనా (డి) పాకిస్థాన్ [ ]

19. కరెంట్ అక్కౌంట్ ఎక్కువగా ఉపయోగించువారు

(ఎ) వ్యాపారులు (బి) ఉద్యోగులు (సి) టీచర్స్ (డి) రైతులు [ ]

20. ప్రభుత్వం ఏ మతానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం

(ఎ) ప్రజాస్వామ్యం (బి) లౌకికతత్వ (సి) సార్వభౌమత్వం డి) పార్లమెంటరీవిధానం [ ]

21. ప్రధానమంత్రిని ఎన్నుకొనువారు

(ఎ) రాష్ట్ర యం.యల్.ఎ లు (బి) ప్రజలు (సి) లోక్‌సభ సభ్యులు (డి) రాజ్యసభసభ్యులు [ ]

22. ప్రస్తుత సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరు

(ఎ) జస్టిస్ నాగార్జునరెడ్డి (బి) జస్టిస్ దత్ (సి) జస్టిస్ వెంకటాచలయ్య

(డి) జస్టిస్ సుందర్‌రామన్ [ ]

23. భూ సంస్కరణల ముఖ్య ఉద్దేశ్యము ఏది ?

(ఎ) సామాజికన్యాయం (బి) పేదరిక నిర్మూలన (సి) దున్నేవాడిదే భూమి (డి) పైవన్నీ [ ]

**2. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి**

24. ఎ) ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి 1x10=10

కాగితపు నోట్లకు కూడా కొన్ని లోపాలున్నాయి. అది మురికి అవుతుంది, చిరిగిపోతుంది. దాంతో నోట్లకు ప్లాస్టిక్‌ను ఉపయోగించాలన్న భావన ఏర్పడింది. ప్లాస్టిక్ లేదా పాలిమర్ నోట్లను కూడా తేలికగా గుర్తించవచ్చును. ఇది నీటికి తడవదు. పర్యావరణానికి హాని చేయదు.

ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు చినిగిపోవడం, దుమ్ము పట్టడం నకిలీ తయారు చేయడం వంటి సమస్యలకు ఏ విధంగా పరిష్కారం చూపును?

లేదా

బి) దేశంలోని ప్రజల పోషక విలువలు స్థాయి చాలా తక్కువగా ఉందని ఇటీవల అధ్యయనాలలో తెలుస్తున్నది. దేశంలో చాలా మంది ప్రజలు తాము పోషకాహార లోపానికి గురవుతున్న విషయాన్ని గుర్తించే స్థితిలో కూడా లేకపోవడం దురదృష్టకరం.

పోషకాహారంలో ఏ సమస్యను అధిగమించడానికి "మధ్యాహ్న భోజనపథకం " ఎంతవరకు ఉపయోగపడుతుంది? సొంతమాటలలో వివరించండి.

3. సమాచార నైపుణ్యాలు (15 మార్కులు) 5x2=10

25. క్రింద ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు వ్రాయుము

| | గోపాల్ | శ్రీను | రాము |
|---|---|---|---|
| కొనుగోలు చేయు వస్తువులు | బియ్యం | మేక | గోధుమలు |
| అమ్మబడు వస్తువులు | మేక | గోధుమలు | బియ్యం |

1. వస్తుమార్పిడి విధానము అనగానేమి ?
2. గోపాల్ మరియు శ్రీనుల మధ్య వస్తుమార్పిడి జరగకపోవడానికి కారణమేమి?

3. రాము కొనదలచిన వస్తువు ఏది ?
4. ముగ్గురి మధ్య వస్తుమార్పిడి జరగడం సాధ్యమగునా ?
5. పై సమస్యలకు ద్రవ్యం పరిష్కారమార్గము చూపుతుందా ?వరు ?

26. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి రైతులు అధికమొత్తంలో ఆహారధాన్యాలు, ఇతరఉత్పత్తులు పండించసాగారు. సాగుచేస్తున్న అదే విస్తీర్ణములో రైతులు అధిక మొత్తం ఉత్పత్తి చేయసాగారు. వరి, గోదుమ, గింజధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి వాటి ఉత్పత్తిలో గత నాలుగు దశాబ్దాల కాలంలో భారతదేశ ఉత్పత్తి రెండు రెట్లు పెరిగింది. 1990 కాలంలో, 21వ శతాబ్దపు ప్రారంభంలో రైతులు ప్రతి సంవత్సరం 200 మిలియన్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి చేశారు. 5x1=5

1. 21వ శతాబ్దంలో రైతులు అధిక మొత్తంలో ఆహార ధాన్యాలు పండించడానికి కారణము ఏమి?
2. గత నాలుగు దశాబ్దాల కాలంలో భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు ఎన్ని రెట్లు పెరిగినది ?
3. 21వ శతాబ్దం ప్రారంభంలో ప్రతి సంవత్సరం రైతులు ఎన్ని మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు పండిస్తున్నారు?
4. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అంటే ఏమిటి?
5. ఇటీవల కాలంలో అధిక ఉత్పత్తి చేస్తున్న పంటలు ఏవి?

**4 సమకాలీన సామాజిక అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం** 1x10=10

27. ఎ) అడవుల పరిరక్షణలో గిరిజనులు ఏ విధంగా సహాయపడతారు ? అడవులు గిరిజనులకు ఎలా ఉపయోగపడుచున్నాయి.

లేదా

బి) భారత ఆర్థిక వ్యవస్థపై బ్రిటీషు పరిపాలన ప్రభావం కలదని ఏ విధముగా తెలుసుకోవచ్చును.

**5. పట నైపుణ్యాలు** (15 మార్కులు)

28. ఆంధ్రప్రదేశ్ పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి 5x2=10




1. రాయలసీమ జిల్లాలు ఏవి ?
2. ఆంధ్రప్రదేవ్‌కు దక్షిణముగా గల రాష్ట్రం ఏది ?
3. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జిల్లాలు ఎన్ని ?
4. కోస్తా జిల్లాల సంఖ్య ఎంత ?

5. తెలంగాణా రాష్ట్రంలో సరిహద్దుగల జిల్లాలు ఏవి?

29. భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి 5x1=5



ఎ. ఢిల్లీ బి. అండమాన్‌నికోబార్ సి. లక్నో డి. గుంటూరు ఇ. హైదరాబాద్

**6. ప్రశంశ, సున్నితత్వము (10 మార్కులు)** 1x10=10

30. ఎ. అడవులు మానవునికి ఏ విధముగా సహాయపడుతున్నాయి?

లేదా

బి. టండ్రా ప్రాంతపు జీవన విధానమును నీవు ఏ విధముగా వివరించగలవు ?